RNI-TELTEL/2017/72695

శుభ

తెలంగాణ

11 జనవరి 2022

మంగళవారం | మేష్చల్

సంపుటి: 04 సంచిక: 328 పేజీలు - 04

వెల: 4 రూ/.

ఎడిటర్: నాగళ్ళ చంద్రశేఖర్

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangaredduy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri.

తెలంగాణకు మూడు రోజుల పాటు వర్షాలు



హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) తెలంగాణ వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందిని వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో వర్షాలు కురవనున్నాయి. పలు చోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. సంగారెడ్డి, మెదక్, సర్దాపూర్, సిద్దిపేట, శామీర్ పేటతో పాటు యాదాద్రి, సిరిసిల్ల, కరీంనగర్, జనగాం జిల్లాల్లో పిడుగులతో కూడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.ఇప్పటికే పలు తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి.మరోవైపు హైదరాబాద్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. పిడుగులతో కూడిన వర్షం పడొచ్చని. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈరోజు ఉదయం నుంచి ఆకాశం మేఘాలతో నిండి ఉంది... చల్లని గాలులు వీస్తున్నాయి. పలు జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై ఉండటంతో చలి తీవ్రత కాస్త తగ్గింది.

తెలుగు రాష్ట్రాల్లో ఐటీ
సోదాల కలకలం

మూడు రియల్ ఎస్టేట్ సంస్థలపై దాడులు

రూ.800 కోట్లకుపైగా అనధికారిక లావాదేవీలు?

కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్న అధికారులు 2



ఇతర రాష్ట్రాలకు రూ.1800 నుండి రూ.2000 వరకు బేరం

దందాకు రెవెన్యూ పౌర సరఫరా, పోలీసు శాఖ అధికారులు పరోక్ష సహకారం 2

పాత రంగారెడ్డి జిల్లా, నల్గొండ లో రేషన్ బియ్యం దందా జోరు

- హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ)

రేషన్ బియ్యం దందా?

క్వింటాల్ కు రూ.1000 నుండి రూ.1500 వరకు కొనుగోలు



వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్..
కాంగ్రెస్ వాళ్లే

బీజేపీ చరిత్రను మార్చే కుట్ర చేస్తుంది

బీజేపీ పై మరోసారి కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి తీవ్ర స్థాయిలో ఫైర్ 2

కరోనా వ్యాప్తి తీవ్రమవుతోంది
అప్రమత్తంగా ఉండండి

జనసేన అధినేత పవన్ కల్యాణ్ హెచ్చరిక 2

నకిలీ సర్టిఫికెట్లను
గుర్తించేందుకు ప్రత్యేక పోర్టల్

తెలంగాణ డీజీపీ మహేందర్ రెడ్డి ప్రకటన

ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి కలిసి సమీక్ష 2

ఫేక్ సర్టిఫికెట్లను గుర్తించేదుకు ప్రణాళిక

బీజేపీ వాళ్లకు బుద్ధి ఉందా?

కేసీఆర్ తప్పులుకు మద్దతు తెలుపుతున్న బీజేపీ

ఉద్యోగుల్లో చీలిక తెచ్చేందుకు జీవో 317

లెఫ్ట్ నేతలతో కేసీఆర్ డ్రామాలు

కాంగ్రెస్ కు రాజకీయాలు కాదు.. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఫైర్ 2



చెస్ ప్లేయర్ మలికా హండాను
అక్కున చేర్చుకున్న కేటీఆర్

పంజాబ్ క్రీడాకారిణికి రూ.15 లక్షలు సాయం 2

మలికాకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి



భార్యలను మార్చుకుంటూ శృంగారం

వెయ్యి మంది జంటల గుట్టురట్టు

కేరళలో రహస్యంగా కొనసాగుతోన్న గలీజ్ వ్యవహారం

ఓ ఇల్లాలు ఫిర్యాదులో వెలుగులోకి వచ్చిన ఘటన

ఏడుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు 2





సంక్రాంతి పండుగకు వెళ్తూ..

నార్కెట్ పల్లి - అద్దంకి రహదారిపై ట్రాక్టర్, బైక్ ఢీ

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి 2

దేశవ్యాప్తంగా మొదలైన బూస్టర్ డోసు పంపిణీ

60 ఏండ్లు దాటినోళ్లకు ఫస్ట్ ప్రియారిటి 2





నల్లగొండ జిల్లాలో నరబలి

మహంకాళి విగ్రహం వదద తల

మొండెం కోసం పోలీసుల సెర్చింగ్

హతుడు సూర్యాపేట జిల్లా పాలకీడు మండల వాసీ 2

కరోనా వ్యాప్తి తీవ్రమవుతోంది అప్రమత్తంగా ఉండండి

జనసేన అధినేత పవన్ కల్యాణ్ హెచ్చరిక

హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) దేశంలో కరోనా వ్యాప్తి తీవ్రమవుతున్న తరుణంలో యావత్ ప్రజానీకం అప్రమత్తమవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ సూచించారు. కరోనా బారిన పడుతున్న వారి సంఖ్య దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న సమాచారాన్ని మీడియా ద్వారా మనం ఎప్పటికప్పుడు చూస్తూనే ఉన్నామన్నారు. దేశంలో నిన్న ఒక్క రోజే లక్ష 80 వేల మందికి కరోనా సోకినట్లు గణాంకాలు తెలుపుతున్నాయన్నారు. అంతకు ముందు రోజు ఆ సంఖ్య లక్ష 59 వేలుగా ఉందంటే మహమ్మారి వేగంగా విస్తరిస్తోందని అందరూ గమనించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో 12వందలకు పైగా, తెలంగాణలో 15వందలకు పైగా కేసులు నమోదయ్యాయని తెలిపారు. చూస్తుండగానే కరోనా సోకిన వారు మన చుట్టూ పెరుగుతున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం కరోనా యాక్టీవ్ కేసులు 7.23 లక్షలు ఉన్నాయని కేంద్ర ఆరోగ్య శాఖ చెప్పిన క్రమంలో మనమందరం అప్రమత్తంగా ఉండి ఈ మహమ్మారిని తరిమేద్దామని పేర్కొన్నారు. అందుబాటులో ఉంటే డబుల్ మాస్క్ ధరించండి అంటూ ప్రజలకు పవన్ కల్యాణ్ సూచించారు. విందులు, సమావేశాలు వంటి వాటిని కొన్నాళ్లపాటు వాయిదా వేసుకోవడం ఉత్తమం అంటూ పేర్కొన్నారు. రాబోయే సంక్రాంతి పండుగను కూడా కుటుంబ సభ్యులతో మాత్రమే జరుపుకోడానికి ప్రయత్నించండి అంటూ సూచించారు. ఇప్పటి వరకు టీకా తీసుకొని వారు ఉంటే తప్పనిసరిగా టీకా వేయించుకోవాలంటూ తెలిపారు. తరచూ చేతులు శుభ్రం చేసుకోవడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఇటువంటి చిన్న చిన్న జాగ్రత్తలతో కరోనా ఉధృతాన్ని కొంతవరకు తగ్గించుకోగలమని సూచించారు. కరోనా సెకండ్ వేవ్‌లో మందులు, ఆక్సిజన్ దొరకక ప్రజలు అల్లాడిపోయారంటూ పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఎందరినో ఆ సమయంలో మనం కోల్పోయాం.. ఈసారి అటువంటి పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలుగు రాష్ట్రాలలోని ప్రభుత్వాలను పవన్ కల్యాణ్ కోరారు. ప్రభుత్వాలు తక్షణమే అప్రమత్తం కావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నానంటూ పవన్ కల్యాణ్ ప్రకటనలో తెలిపారు.

సంక్రాంతి పండుగకు వెళ్తూ..

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి

నల్లగొండ జనవరి 10 (శుభ తెలంగాణ) దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామ శివారులో నార్కెట్ పల్లి – అద్దంకి రహదారిపై ట్రాక్టర్, బైక్ ఢీ కొన్న ప్రమాదంలో అన్నా, చెల్లితో పాటు మేనల్లుడు మృతి చెందిన హృదయ విధారక సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. వాడపల్లి ఇంచార్జీ ఎస్ఐ వీరశేఖర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వాడపల్లి గ్రామానికి చెందిన బాణోతు అంజి(20), బాణోతు అంజలి(17), రమావత్ నవదీప్(7) ట్రాక్టర్, బైక్ ఢీకొని అక్కడికక్కడే దుర్మరణం చెందారు. దామరచర్ల గురుకుల కళాశాలలో ఇంటర్ చదువుతున్న అంజలి సంక్రాంతి సెలవుల్లో గడిపేందుకు మిర్యాలగూడ మండలం బోట్యా నాయక్ తండాలో నివాసముంటున్న తన అక్క ఇంటికి వెళ్ళింది. సోమవారం తిరిగి తన అన్న అంజి తో కలిసి అక్క కొడుకైనా నవదీప్ ను వెంట పెట్టుకొని బైక్ పై వాడపల్లి కి వెళ్తుండగా బొత్తల పాలెం వద్ద వీరి బైక్ ట్రాక్టర్ ఢీ కొని ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందటంతో వాడపల్లి, బొట్యానాయక్ తండాల్లో విషాద ఛాయలు నెలకొన్నాయి. మృతుల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. పోస్ట్ మార్టం నిమ్మిత్తం మృతదేహాలను మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కు తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.ఏరియా హాస్పిటల్ కు చేరుకున్న మృతదేహాలను ఎమ్మెల్యే తనయుడు నల్లమోతు సిద్దార్ధ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి లు వేర్వేరుగా సందర్శించి బాధిత కుటుంబాలకు ఓదార్చారు.

చెస్ ప్లేయర్ మలికా హండాను అక్కున చేర్చుకున్న కేటీఆర్

హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) ఎవరైనా కష్టంలో ఉంటే వెంటనే స్పందించే మంచి మనసు మంత్రి కేటీఆర్ సొంతం. తెలంగాణ ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మరోసారి తన మానవతను, సేవాగుణాన్ని చాటుకున్నారు. పంజాబ్ రాష్ట్రానికి చెందిన బధిర చెస్ ప్లేయర్ మలికా హండాకు 15 లక్షల సాయం అందించారు. తన కుటుంబ సభ్యులతో కేటీఆర్‌ను ఆమె కలిశారు. చెస్ పోటీల కోసం సిద్ధమయ్యేందుకు ఉపయోగపడే విధంగా ల్యాప్‌టాప్‌ను కూడా కేటీఆర్ బహుమతిగా అందించారు. మలికాకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను కేటీఆర్ కోరారు. మంత్రి కేటీఆర్‌కు మలికాతో పాటు ఆమె కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. మలికా హండా.. బధిర చెస్ ప్లేయర్. పంజాబ్‌కు చెందిన మలిక పుట్టుకతోనే చెవిటి, మూగ సమస్యలతో బాధపడుతోంది. తన ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని నిరూపించింది. ఆమె ఇప్పటివరకూ ప్రపంచ టోర్నీతో పాటు ఆసియా చాంపియన్‌షిప్‌లో రెండు స్వర్ణాలు, నాలుగు రజతాలు గెలుచుకుంది. అంతేకాదు జాతీయ బధిర చెస్ చాంపియన్‌షిప్‌లో ఏకంగా ఏడుసార్లు పసిడి పతకం కైవసం చేసుకోవడం విశేషం. సొంత రాష్ట్రం పంజాబ్ పట్టించుకోవడం లేదని ట్వీట్ చేసింది. దీంతో తెలంగాణ మలికను అక్కున చేర్చుకుంది. తన దృష్టికి వచ్చిన ట్వీట్‌పై రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తనదైన శైలిలో స్పందించారు. మలికకు సంబంధించి వివరాలు అందుకున్న కేటీఆర్ కుటుంబ సభ్యులతో కలిసిన మలికను అభినందించి సాయం అందించారు. ఈ సందర్భంగా మలిక కుటుంబసభ్యులు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

తెలుగు రాష్ట్రాల్లో ఐటీ సోదాల కలకలం

హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) ఏపీ, తెలంగాణలో నాలుగు రోజులుగా పలు రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఐటీ సోదాలు జరిగాయి. మూడు రియల్ ఎస్టేట్ కంపెనీల్లో రూ.800 కోట్ల అనధికారిక లావాదేవీలు జరిపినట్లుగా గుర్తించారు. నవ్య డెవలపర్స్, రాఘ మయూరి ఇన్ ఫ్రా, స్కందాన్షీ ఇన్ ఫ్రా సంస్థల్లో సోదాలు జరిగాయి. ఈ కంపెనీల్లో ఒక కోటీ 64 లక్షల రూపాయల నగదుని ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దాడుల విషయం తెలిసి అధికారులకు చిక్కకుండా సాఫ్ట్ వేర్ ను ధ్వంసం చేశారని తెలిపారు. మూడు రియల్ ఎస్టేట్ డెవలపర్ల కార్యాలయాల్లో ఆదాయపు పన్ను శాఖ సోదాలు నిర్వహించింది. ఈ సోదాలు జనవరి 5 నుంచి మొదలయ్యాయి. ముఖ్యంగా కర్నూలు, అనంతపురం, కడప, నంద్యాల, బళ్లారి తదితర ప్రాంతాల్లో తనిఖీలు జరిగాయి. ఈ తనిఖీల్లో చేతితో రాసిన పుస్తకాలు, అగ్రిమెంట్లు మొదలైన అనేక నేరారోపణ పత్రాలను ఇన్‌కమ్ టాక్స్ అధికారులు గుర్తించారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ తో పాటు ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్ల నుంచి కూడా డిజిటల్ డేటా స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. లెక్కలను తారుమారు చేసేలా.. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఉపయోగిస్తున్నట్టు ఇన్‌కమ్ టాక్స్ అధికారులు కనుగొన్నారు.

మొదలైన బూస్టర్ డోసు పంపిణీ



హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) కరోనా మహమ్మారి ఇప్పుడప్పుడే వదిలేలా లేదు.. రూపం మార్చుకున్న రాకాసి వైరస్ కొత్త వేరియంట్ ఒమిక్రాన్ రూపంలో విరుచుకుపడుతోంది. దీంతో వ్యాక్సినేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసింది కేంద్ర ప్రభుత్వం. ఈ క్రమంలో మహమ్మారిపై పోరాటంలో భారత్ మరో మైలురాయిని దాటింది. ఈ సమయంలో కొవిడ్ వ్యాక్సిన్ మూడో డోసు పంపిణీని ప్రభుత్వాలు చేపట్టాయి. నేటి (జనవరి 10, సోమవారం) నుంచి దేశవ్యాప్తంగా అర్హులు అందరికీ కొవిడ్ వ్యాక్సిన్ బూస్టర్ డోసు పంపిణీ ప్రక్రియను మొదలుపెట్టింది.

ఇందులో భాగంగా హెల్త్ కేర్, ఫ్రంట్‌లైన్ వర్కర్లు, పోలీసులు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వృద్ధులకు సోమవారం నుంచి కరోనా టీకా బూస్టర్ డోస్(ప్రికాషనరీ) వేయడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ దవాఖానల్లో బూస్టర్ డోసు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైదరాబాద్ చార్మినార్ వద్ద ఉన్న ప్రభుత్వ యునానీ హాస్పిటల్‌లో ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. బూస్టర్ డోస్‌పై అనుమానాలొద్దని అన్నారు. బూస్టర్ డోస్‌తో ప్రయోజనాలు ఉన్నాయని.. అర్హులైన అందరూ బూస్టర్ డోసు తీసుకోవాలని కోరారు. అమెరికా బ్రిటన్ వంటి దేశాల్లో బూస్టర్ డోస్ తీసుకుంటున్నారని అన్నారు.

రాష్ట్రంలో మొదటి డోస్ 102 శాతం, రెండో డోసు 78 శాతం వ్యాక్సినేషన్ పూర్తి అయిందని చెప్పారు. వ్యాక్సిన్ పంపిణీలో తెలంగాణ ముందజలో ఉందన్నారు. రాష్ట్రంలో వ్యాక్సినేషన్‌ను 100 శాతం పూర్తిచేసే విధంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. కరోనా నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి మాస్క్, వ్యాక్సిన్ తప్పనిసరి అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హెల్త్ కేర్, ఫ్రంట్ లైన్ వర్కర్లు కలిపి 6.34 లక్షల మంది ఉన్నారు. 60 ఏండ్లు దాటినోళ్లు 41.6 లక్షల మంది ఉండగా, వారిలో 20 శాతం మంది వివిధ రోగాలతో బాధపడుతున్నట్టు హెల్త్ డిపార్ట్‌మెంట్ అంచనా వేసింది. కాగా, వ్యాక్సినేషన్‌కు సంబంధించిన గైడ్‌లైన్స్‌ను కేంద్ర ఆరోగ్యశాఖ ఆదివారం విడుదల చేసింది. తొలి రెండు డోసులు ఏ వ్యాక్సిన్ తీసుకుంటే, మూడో డోసు కూడా అదే వ్యాక్సిన్ తీసుకోవాలని స్పష్టం చేసింది. రెండో డోసు తీసుకొని 9 నెలలు(39 వారాలు) పూర్తయిన వారికి మాత్రమే బూస్టర్ డోసు ఇవ్వాలని సూచించింది.

మూడో(బూస్టర్) డోసు పొందానికి అర్హులైన వారిలో 1.05 కోట్ల మంది ఆరోగ్య కార్యకర్తలు, 1.9 కోట్ల మంది ఫ్రంట్‌లైన్ కార్మికులు, ఇతర తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న 60 ఏళ్ల పైబడిన 2.75 కోట్ల మందిని అర్హులుగా గుర్తించామని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. అర్హులుగా గుర్తించిన వారి ఫోన్ నంబర్‌కు కోవిన్ పోర్టల్ నుంచి ఎస్ఎంఎస్ అందుతుందని ఆరోగ్య మంత్రి మాండవీయ తెలిపారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో 45 వేల మంది ఆరోగ్య కార్యకర్తలు 'ముందుజాగ్రత్త మోతాదు' తీసుకుంటున్నారు. అన్ని ప్రభుత్వ, మునిసిపల్, ప్రైవేట్ టీకా కేంద్రాలలో బూస్టర్ లేదా నివారణ మోతాదులు ఇవ్వడం జరుగుతుందని కేంద్ర స్పష్టం చేసింది. కాగా, రెండో డోస్ వ్యాక్సిన్ తీసుకున్న తరువాత తొమ్మిది నెలలు లేదా 39 వారాల వ్యవధి ఉన్న వారికి బూస్టర్ డోస్ ఇస్తారు. దీనికోసం కొత్తగా కోవిన్ పోర్టల్‌లో మరోసారి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని వైద్య సిబ్బంది స్పష్టం చేసింది. అయితే, ఇప్పటికే రెండు డోసులు పొందారు. కాబట్టి ప్రిస్క్రిప్షన్స్, మెడికల్ హిస్టరీకి సంబంధించి పేపర్లు చూపించకుండానే వృద్ధులు మూడో డోసు వ్యాక్సిన్ పొందొచ్చు.

వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్.. కాంగ్రెస్ వాళ్లే

కాంగ్రెస్ సీనియర్ నేత, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి

హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) బీజేపీ పై మరోసారి కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ పై ధ్వజమెత్తారు. బీజేపీ పై ప్రశ్నల వర్షం కురిపించారు. నల్లధనం తెచ్చి పేదల అకౌంట్లలో 15 లక్షలు వేస్తా అన్నారు. ఏమైంది...? తెలంగాణకి వస్తున్న బీజేపీ ముఖ్యమంత్రులు 15 లక్షల ప్రస్తావన ఎందుకు తేవడం లేదు..? బీజేపీ చరిత్ర మార్చే కుట్ర చేస్తుంది తప్పితే చేసింది ఏం లేదని విమర్శించారు. బీజేపీ నాయకులు మాట మీద నిలబడే మనుషులు కాదంటూ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఏం చేసింది అంటుంది... కాంగ్రెస్ చేసినప్పుడు మోడీ పుట్టలేదలేని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.వల్లభాయ్ పటేల్ ..సుభాష్ చంద్రబోస్.. కాంగ్రెస్ వాళ్లే అన్న విషయాన్ని బీజేపీ నేతలు గుర్తుపెట్టుకుంటే మంచిదన్నారు. బీజేపీ ఇప్పుడు వల్లభాయ్ పటేల్ విగ్రహం పెట్టి వల్లభాయ్ పటేల్‌ను మేమే గుర్తించామంటూ డబ్బా కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. స్వాతంత్ర్యం తెచ్చింది.. కాంగ్రెస్.. సమస్యలు తీర్చింది కాంగ్రెస్... సమస్యలు సృష్టించేది బీజేపీ అంటూ మండిపడ్డారు. బీజేపీకి అసలు విలువలు ఉన్నాయా..? కాంగ్రెస్ గెలిచిన రాష్ట్రాల్లో ప్రభుత్వాన్ని కూల్చి గద్దె నెక్కింది బీజేపీ కాదా..? అంటూ నిప్పులు చెరిగారు. బీజేపీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నది.. ఏమైంది..? అంటూ ప్రశ్నించారు. వరి కొనుగోలు సమస్య తెచ్చింది బీజేపీ కాదా.. విచిత్ర ఉద్యమాలు చేస్తోంది బీజేపీ అంటూ జగ్గారెడ్డి బీజేపీపై విరుచుకుపడ్డారు. 2023లో కేసీఆర్ ఎన్నికలకు పోయే అవకాశం ఉండోచ్చు అంటూ జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

నకిలీ సర్టిఫికెట్లను గుర్తించేందుకు ప్రత్యేక పోర్టల్



హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) ఉన్నత విద్యామండలి కార్యాలయంలో తెలంగాణలోని అన్ని యూనివర్సిటీల వీసీలతో డీజీపీ మహేందర్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్ అకడమిక్ రికార్డ్స్ వెరిఫికేషన్ సర్వీసెస్‌పై ప్రత్యేకంగా చర్చ జరిగింది. నకిలీ సర్టిఫికెట్లను చెక్ చేయడంపై అధికారులు సమీక్షించారు. విద్యార్థుల డేటా వెరిఫికేషన్‌పై మేధో మదన సమావేశం నిర్వహించామని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి వెల్లడించారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ సాధికారికంగా, సులభంగా, అథెంటిక్‌గా ఉండాలని భావిస్తున్నామని... ఫేక్ సర్టిఫికెట్లను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో నకిలీ సర్టిఫికెట్ల నివారణకు డీజీపీ మహేందర్‌రెడ్డి పలు సూచనలు చేశారు. సర్టిఫికెట్ అసలుదో కాదో.. అని తెలుసుకునేందుకు ఆన్‌లైన్ సిస్టమ్ ఉపయోగించవచ్చన్నారు. నకిలీ సర్టిఫికెట్లను గుర్తించేందుకు ప్రత్యేకంగా పోర్టల్ రూపొందించామన్నారు. యూనివర్సిటీలు జారీ చేసే అన్ని సర్టిఫికెట్లను పోర్టల్‌లో నమోదు చేశామన్నారు. ఫేక్ సర్టిఫికెట్లపై ప్రభుత్వం, పోలీస్ శాఖ కలిసి టాలరెన్స్‌తో ముందుకు వెళ్తున్నామని డీజీపీ తెలిపారు. స్టేక్ హోల్డర్స్ అందరికీ ఈజీగా ఉండాలని ఆన్‌లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ అమలు చేస్తున్నామన్నారు. నకిలీ సర్టిఫికెట్లపై లోకల్ పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

నల్లగొండ జిల్లాలో నరబలి

మహంకాళి విగ్రహం వదద తల

మొండెం కోసం పోలీసుల సెర్చింగ్

హతుడు సూర్యాపేట జిల్లా పాలకీడు మండల వాసి

నల్లగొండ జనవరి 10 (శుభ తెలంగాణ) నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామం విరాట్ నగర్ లో మొండెం లేని తల ఘటనలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. హైదరాబాద్–నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారి పై ఉన్న మెట్టు మహంకాళి దేవాలయంలో దేవత విగ్రహం కాళ్ల వద్ద గుర్తుతెలియని వ్యక్తి తలను దుండగులు వదిలి వెళ్లారు. ఉదయం వాకింగ్ కు వెళ్లిన వ్యక్తులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సత్యం ఆధ్వర్యంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ఎక్కడో వ్యక్తిని చంపి తలను ఈ ప్రాంతంలో వదిలి వెళ్లారని చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపులు, సోదాలు చేశారు. జిల్లా ఎస్పీ ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని జిల్లా యంత్రాంగాన్ని అలర్ట్ చేశారు. తలను రాష్ట్ర జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని సోషల్ మీడియా గ్రూపులలో పోస్ట్ చేయడంతో మృతుడు సూర్యాపేట జిల్లాకు చెందిన రమావత్ దేవేందర్ గా గుర్తించారు. ఈ మేరకు పూర్తి సమాచారం కోసం అధికారులు దేవేందర్ ర్ బ్యాక్గ్రౌండ్ పై పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించారు . మృతుడి పేరు తెలియడంతోజిల్లా పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. కుటుంబ కలహాల ప్రేమ వివాహమా, తదితర వివరాలపై జిల్లా పోలీసు యంత్రాంగం దృష్టి కేంద్రీకరించినట్లు సమాచారం.

మతిస్థిమితం లేని వ్యక్తిని చంపేశారా..?

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని శూన్య పహాడ్ గ్రామానికి చెందిన రామావత్ శంకర్ కుమారుడు రమావత్ జలేంధర్(30). అతడికి గత కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేకపోవడంతో హైదరాబాద్లోని ఎర్రగడ్డ ఆస్పత్రిలో చికిత్స అందించారు. ఆ తర్వాత ఇంటికి తీసుకువచ్చినా ఆయన మానసిక స్థితి సరిగా లేకపోవడంతో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయాడు. ఇటీవల రంగారెడ్డి జిల్లా తుర్కయంజల్ ప్రాంతంలో ఉన్నట్లు సమాచారం అందింది. ఈ క్రమంలో మెట్టు మహంకాళి గుడి వద్ద మొండెం లేని తల కనిపించింది . కుమారుని ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు గ్రామస్తులు చింతపల్లి మండలానికి తరలివెళ్లారు. కాగా హతుడికి ఇద్దరు సోదరీమణులు ఉన్నారు.

బీజేపీ వాళ్లకు బుద్ధి ఉందా?



హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) తెలంగాణ రాజకీయంలో రోజుకో వీధి బాగోతం నడుస్తోందని మండిపడ్డారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. ఇతర రాష్ట్రాల్లో నటులను ఇక్కడికి తెచ్చి రంజింప చేసే పనిలో బీజేపీ ఉందని విమర్శించారు. కాంగ్రెస్ కి రాజకీయ ప్రయోజనాల కంటే. .రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం అన్నారు. కెసిఆర్ రూపొందించిన కొత్త జోనల్ వ్యవస్థ కి కేంద్రం ఆమోదం తో రాష్ట్రపతి ఉత్తర్వులు తెచ్చింది. జీఓ 317తో ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా 317 జీఓ ఉందన్నారు రేవంత్. స్థానికత కోల్పోకుండా ఉద్యోగ కల్పన ఉండాలి. నాలుగు లక్షల మంది ఉద్యోగులలో చిచ్చు పెట్టారు. ఉద్యోగుల్లో కొందరిని తన వైపు తిప్పుకునే ఆలోచన లో నే జీఓ 317 వుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగానే ఉన్న ఉద్యోగుల్లో చీలిక తెచ్చి...ఒక వర్గాన్ని అనుకూలంగా మలుచుకున్నారు. బండి సంజయ్..క్యాంప్ ఆఫీస్ దీక్ష చేస్తారు అంటారు. జాగరణ అంటే.. నైట్ క్యాంప్ ఆఫీస్ లో పడుకుని పొద్దుగాల ఇంటికి పోతా అన్నాడు. అదేదో పెద్ద సమస్య అన్నట్టు.. రాష్ట్ర ప్రభుత్వం కట్టర్లు.. అరెస్ట్ చేసి 48 గంటల్లో సమస్య ముగిసింది. బీజేపీ నేతలు గంగిరెద్దుల వాళ్ళు లెక్క వచ్చిపోతున్నారు. కార్గిల్ వీరున్ని ముద్దాడినట్టు సంజయ్ ని బీజేపీ ముఖ్యమంత్రులు ముద్దాడుతున్నారు. బీజేపీ వాళ్లకు ఏమైనా బుద్ధి ఉందా? రాష్ట్రం పంపిన నివేదిక కు కేంద్రమే ఆమోదం తెలిపి రాష్ట్రపతి ఉత్తర్వులు ఇప్పించింది మీరే కదా. రాష్ట్రం పంపిన నివేదిక తప్పు అయితే....కేంద్ర మంత్రి వర్గం ఎలా ఆమోదం పలికిందన్నారు రేవంత్. కెసిఆర్ తప్పు చేస్తే... దానికి మద్దతు చెప్పింది బీజేపీ. కేంద్ర ఆదేశాలు వెనక్కి తీసుకోవచ్చు కదా. జోనల్ విధానం అంతా కేంద్రం చేతిలోనే ఉంది. కేంద్ర మంత్రి వర్గంలో కెసిఆర్ నిర్ణయాన్ని గుడ్డిగా ఆమోదం తెలిపిన కిషన్ రెడ్డీ ఇక్కడ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడు. బండి..గుండు.. ఇద్దరు ఉద్యోగులను మోసం చేస్తున్నారు. కేంద్రంలో అధికారం లో ఉన్నప్పుడే జీఓ 317 పై న్యాయం చేయట్లేదు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే న్యాయం చేస్తారా..? లెఫ్ట్ నేతలను కెసిఆర్ ఇంటికి పిలిచి డ్రామాలు మొదలు పెట్టారు. కెసిఆర్ బీజేపీ పంజరంలో చిలుక అన్నారు. బీజేపీ మాటలే కెసిఆర్ పలుకుతారు.గ్యాస్ ప్రయోగించింది. మోడీ ఆదేశాలతోనే కెసిఆర్ మాట్లాడుతున్నారు. బీజేపీ..కాంగ్రెస్ కి వ్యతిరేకంగా కూటమి కట్టాలని కెసిఆర్ కి ఉంటే జగన్ తో మాట్లాడారా. ఎస్పీని కలిశావా.. నవీన్ పట్నాయక్ నీ కలిశావా..? యూపీయేలో ఉన్న డీఎంకే..శరద్ పవార్ నే కలుస్తున్నారు. యూపీ యేకి దగ్గర ఉన్న వాళ్ళను దూరం చేసే పనిలో ఉంది. కెసిఆర్ సుపారీ చేస్తున్నాడు. ఉత్తర ప్రదేశ్ లో కెసిఆర్.. సమాజ్ వాదీ పార్టీ కి మద్దతు ఇస్తాడా .? లెఫ్ట్ పార్టీ లు యూపీలో అఖిలేష్ కి మద్దతు ఇస్తున్నాయి. కెసిఆర్ మోడీ షేర్వాణి లో గులాబీ కాక పోతే ... యూపీ లో సమాజ్ వాదీ పార్టీకి మద్దతు పలుకుతావా..? అఖిలేష్ కి ప్రచారం చేస్తావా..? అందుకు సిద్దంగా ఉన్నావా..?బీజేపీ..టీఆర్ఎస్ జనాన్ని మభ్యపెడుతున్నారని విమర్శించారు.



ఇస్రో చైర్మన్‌కు 'హానరిస్‌కాసా'తో సత్కారం

హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్(ఇస్రో) చైర్మన్ డాక్టర్ కే శివన్‌ను.. కేఎల్‌డీమ్డ్ టు బీ యూనివర్సిటీ 'హానరిస్ కాసా'తో సత్కరించింది. వర్సిటీ 11వ స్నాతకోత్సవాన్ని పురస్కరించుకొని బెంగళూరులో సోమవారం వర్సిటీ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ కే శరత్ కుమార్ ఈ డాక్టరేట్ ను శివన్ కు అందజేశారు. ఈ సందర్భంగా కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ శివన్ భారతదేశంలోనే ఏరోస్పేస్ ఇంజినీరింగ్ రంగంలో స్ఫూర్తిదాయక వ్యక్తిగా ఖ్యాతిగడించారని కొనియాడారు. ఇప్పటికే ఆయన పలు జాతీయ, అంతర్జాతీయ ప్రశంసలను ఆయన అందుకున్నారన్నారు.

రేషన్ బియ్యం దందా

హైదరాబాద్ జనవరి 8 (శుభ తెలంగాణ) ఉమ్మడి రంగారెడ్డి అలాగే నల్గొండ జిల్లాలో జోరుగా సాగుతున్న రేషన్ బియ్యం దందా.దళారుల ద్వారా రేషన్ బియ్యాన్ని లబ్ధిదారుల నుండి సేకరిస్తున్న కొంతమంది రైస్ మిల్ వ్యాపారస్తులు . వివరాల్లోకి వెళితే దళారులు రూ.1,000 నుండి రూ.1,500 వరకు లబ్ధిదారులకు ఇచ్చి కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు అమ్మి వేస్తారు. తర్వాత రైస్ మిల్లర్లు ఇతర రాష్ట్రాలకు దర్జాగా క్వింటాల్ పై రూ.500 నుండి రూ.600 లాభాన్ని పట్టుకొని విక్రయిస్తున్నారు. అక్రమంగా బియ్యం ఇతర రాష్ట్రాలకు విక్రయించి లక్షల్లో లాభాల గడుస్తున్న దళారులు, రైస్ మిల్ వ్యాపారస్తులు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీని భరిస్తూ లబ్ధిదారులకు బియ్యం అందిస్తున్న నేపథ్యంలో ప్రజలు బాధ్యత వ్యవహరించి సద్వినియోగం చేసుకుంటే బాగుంటుంది కానీ రేషన్ బియ్యాన్ని అమ్ముకొని వారు మోసపోతు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ అక్రమార్కుల జేబులో నింపుతున్నారు.ఈ సబ్సిడీ మనం ప్రభుత్వానికి కట్టే పన్నుల ద్వారా వస్తుందన్న విషయం మరచిపోయి రేషన్ బియ్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారు. ప్రతి నెల ఈ తంతు మామూలుగానే జరుగుతున్నప్పటికీ అత్యధికంగా రంగారెడ్డి, మేడ్చల్,హైదరాబాద్, మెదక్ సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా, వంటి జిల్లాల్లో అక్రమాలు ఎక్కువగా జరుగుతున్నాయి. రంగారెడ్డి జిల్లా నుండి ఆంధ్రకు లారీల్లో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నా సమాచారం ఉన్నప్పటికీ స్పందించని పౌరసరఫరా,పోలీసు శాఖ అధికారులు. అడపాదడపా నామమాత్రంగా పోలీసులు దాడులు నిర్వహిస్తున్నప్పటికీ దళారుల లో ఎలాంటి మార్పు రాకపోవడం శోచనీయం ఇందులో అంతర్యామి ఏంటో ఇప్పటికైనా తెలియాల్సివుంది. ఇకనైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

భార్యలను మార్చుకుంటూ శృంగారం

హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా 1000 మంది జంటలు పరస్పరం భార్యలను మార్చుకుంటూ సెక్స్ కార్యకలాపాలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గత కొంతకాలంలో కేరళలో గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతోన్న ఈ భార్యల స్వాపింగ్ రాకెట్‌ను పోలీసులు బట్టబయలు చేశారు. ఈ రాకెట్‌లో ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. మితిమీరిన లైంగిక కోర్కెలతో ఓ భర్త తన భార్యను మరొకరితో స్వాప్ చేయడానికి యత్నించగా.. సదరు మహిళ మాదనాయకనహళ్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. స్వాపింగ్ బృందంలో 1000 మంది జంటలకు సభ్యత్వం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.కేరళ రాష్ట్రమంతా ఈ భార్యల మార్పిడి రాకెట్ సాగుతోందని చంగంచెరి డీఎస్పీ ఆర్.శ్రీకుమార్ తెలిపారు. సోషల్ మీడియా నెట్‌వర్కింగ్ సైట్స్, టెలిగ్రామ్ గ్రూప్స్ ద్వారా ఈ బాగోతాన్ని కొనసాగిస్తున్నారని డీఎస్పీ అన్నారు. ఈ వ్యవహారంలో పలువురు ఉన్నత కుటుంబాలకు చెందిన వారు, ధనికులు సైతం ఉన్నట్లు గుర్తించామని చెప్పుకొచ్చారు. ఈ రాకెట్‌కు సంబంధించి ఇప్పటివరకు ఏడుగురిని అరెస్ట్ చేశామని.. మరో 25 మందిపై నిఘా ఉంచినట్లు డీఎస్పీ ఆర్.శ్రీకుమార్ వెల్లడించారు.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana.
Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110

ఏపీలో నైట్ కర్ఫ్యూ షురూ

రాత్రి 11 నుంచి ఉదయం 5 గంటల వరకు అమలు

బస్సుల్లో మాస్క్ తప్పనిరి

కొవిడ్‌పై సమీక్షలో సీఎం వైఎస్ జగన్


అమరావతి జనవరి 10 (శుభ తెలంగాణ) కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాత్రిపూట కర్ఫ్యూ విధిస్తూ నిర్ణయం తీసుకుంది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5వరకు కర్ఫ్యూ విధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 'దేవాలయాలు, ప్రార్థనా మందిరాల్లో భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి. మాస్క్ తప్పనిసరి చేసింది. బస్సు ప్రయాణికులు కూడా మాస్క్ ధరించాలి. బహిరంగ ప్రదేశాల్లో 200 మంది, ఇన్‌డోర్స్‌లో 100 మంది మించకుండా చూడాలి. కొవిడ్ నివారణ చర్యలు సమర్థవంతంగా అమలు చేయాలి' అని సీఎం జగన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

కొవిడ్ హోం కిట్‌లో మార్పులు

తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ కొవిడ్ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. కొవిడ్ విస్తరణ, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. దేశవ్యాప్తంగా వైరస్ విస్తరిస్తున్న విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కొవిడ్ సోకిన వారికి దాదాపుగా స్వల్పలక్షణాలు ఉంటున్నాయని తెలిపారు. కొవిడ్‌లో ఒమిక్రాన్ లాంటి కొత్త వేరియంట్ నేపథ్యంలో మార్పు చేయాల్సిన మందుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. ఆమేరకు హోం కిట్‌లో మార్పులు చేయాలని సూచించారు. వైద్యనిపుణులతో సంప్రదించి ఇవ్వాల్సిన మందులను సిద్ధంచేయాలని ఆదేశించారు. అంతేకాకుండా చికిత్సలో వినియోగించే మందుల నిల్వలపై సమీక్ష చేయాలని.. అవసరం మేరకు వాటిని కొనుగోలుచేసి సిద్ధంగా ఉంచుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు.

104 కాల్ సెంటర్ అత్యంత కీలకం

'104కాల్ సెంటర్ ను అత్యంత బలంగా ఉండాలి. ఎవరు కాల్‌చేసినా వెంటనే స్పందించేలా తగిన చర్యలు తీసుకోండి. కొవిడ్ కేర్ సెంటర్లను కూడా సిద్ధం చేయాలి. నియోజకవర్గానికి ఒక కొవిడ్ కేర్ సెంటర్‌ను



ఏర్పాటు చేయాలి. అక్కడ అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలి. కొవిడ్ నివారణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలి. భౌతిక దూరం పాటించేలా, మాస్క్‌లు ఖచ్చితంగా ధరించేలా చూడాలి. మాస్క్‌లు ధరించకపోతే జరిమానాను కొనసాగించాలి' అని సీఎం జగన్ సూచించారు.

మాస్క్ తప్పనిసరి

దుకాణాల్లో, వ్యాపార సముదాయాల్లో కొవిడ్ ఆంక్షలు పాటించేలా చూడాలి. బస్సు ప్రయాణికులు కూడా మాస్క్ ధరించేలా చూడాలి. బహిరంగ ప్రదేశాల్లో 200 మంది, ఇన్‌డోర్స్‌లో 100 మంది మించకుండా చూడాలి. థియేటర్లలో సీటు మార్చి సీటుకు అనుమతించాలి. మాస్క్ తప్పనిసరి చేయాలి. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటలవరకూ కర్ఫ్యూ ఉంచాలి. దేవలయాలు, ప్రార్థనా మందిరాల్లో కూడా భౌతిక దూరం పాటించేలా, మాస్క్ ధరించేలా చూడాలి. ఈ నిర్ణయాలు తక్షణమే అమల్లోకి వస్తాయని సీఎం తెలిపారు.

ఖమ్మంలో అనుమానాస్పద స్థితిలో కానిస్టేబుల్ మృతి!

ఖమ్మం జనవరి 10 (శుభ తెలంగాణ) ఖమ్మం జిల్లా పోలీసు డిపార్ట్‌మెంట్‌లో విషాదం చోటుచేసుకుంది. ఏఆర్ కానిస్టేబుల్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఖమ్మం పట్టణంలోని ఒక ప్రైవేట్ లాడ్జిలో సూసైడ్ చేసుకుని చనిపోయాడు ఏఆర్ కానిస్టేబుల్ అశోక్ కుమార్. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. 2020లో పోలీస్ ఏ.ఆర్ కానిస్టేబుల్ గా నియమితుడైన అశోక్ కుమార్ .. తరువాత కొత్తగూడెం పోలీస్ స్పెషల్ పార్టీలోలో పని చేశాడు. పోలీస్ శాఖలో బదిలీలో ప్రక్రియలో భాగంగా ఇటీవలే ములుగు జిల్లా కు బదిలీ అయ్యాడు. ఇదిలావుంటే, ఈ నెల 8వ తేదీన అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఖమ్మం పట్టణంలోని ఒక ప్రైవేట్ లాడ్జిలో రూమ్ తీసుకున్నాడు. రూమ్ క్లీనింగ్ కోసం వచ్చిన సిబ్బంది.. డోర్ ఎంతసేపటికి ఓపెన్ చేయకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనాస్థలాని చేరుకున్న పోలీసులు.. డోర్ ఓపెన్ చేసి చూడక ఉరి వేసుకుని ఏఆర్ కానిస్టేబుల్ అశోక్ కుమార్ ప్రాణాలు విడిచాడు. మృతదేహన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని యజ్ఞనారాయణపురం అశోక్ కుమార్ సొంత గ్రామం. ఇదిలావుంటే, ఈరోజు సొంత గ్రామంలో అశోక్ కుమార్‌కు నిశ్చితార్థ కార్యక్రమం జరగాల్సి ఉంది. పెళ్లి పీటలు ఎక్కాల్సిన అశోక్ కుమార్ ఆత్మహత్య చేసుకోవడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.



ఆరోగ్యంగా ఉండాలని మృతిన్జయ యాగం

జహీరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పంజాబ్ లో జరిగిన సంఘటన లోసురక్షితంగా బయటపడందుకు వారికి ఆయు, ఆరోగ్యాలు, చేకూరి నిండు నూరేళ్లు జీవించి భారతదేశాన్ని అగ్ర రాజ్యంగ తీర్చి దిద్దేందుకు తగిన శక్తి నివ్వాలని జహీరాబాద్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు ప్రొద్దుటూరు శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో స్థానిక ఆర్యసామాజ మందిరంలో మహా మృతిన్జయ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు సుధీర్ బందారి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నవబాద్ జగన్నాథ్, జిల్లా బీజేపి ఉపాధ్యక్షురాలు అరుణ కావుల్గాస్, మహిళమోర్చా పట్టణ అధ్యక్షురాలు ఆర్చనా శారదా, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు కె.జనార్దన్ రెడ్డి, ఓబీసీ మోర్చా అసంబ్లీ కన్వీనర్ సురేష్ పూరి, జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ పాటిల్, అడికే అరుణ్ కుమార్, ఉప్పల శ్రీకాంత్, అల్లాడి బక్కయ్య గుప్తా,వేణు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణలో మళ్లీ పెరిగిన కరోనా కేసులు

హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) తెలంగాణ రాష్ట్రంలో కరోనా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరిగింది. నేడు రాష్ట్ర వ్యాప్తంగా 1,825 కరోనా కేసులు వెలుగు చూశాయి. అయితే నిన్నటితో పోలిస్తే.. 152 కరోనా కేసులు పెరిగాయి. నేడు రాష్ట్ర వ్యాప్తంగా 1,825 మంది కరోనా బారిన పడ్డారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. నేటి కరోనా బులిటెన్ ను కూడా విడుదల చేశారు. ఈ బులిటెన్ ప్రకారం గడిచిన 24 గంటలలో రాష్ట్రంలో కరోనా బారిన పడి ఒకరు మృతి చెందారు.తెలంగాణ రాష్ట్రంలో కరోనా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరిగింది. నేడు రాష్ట్ర వ్యాప్తంగా 1,825 కరోనా కేసులు వెలుగు చూశాయి. అయితే నిన్నటితో పోలిస్తే.. 152 కరోనా కేసులు పెరిగాయి. నేడు రాష్ట్ర వ్యాప్తంగా 1,825 మంది కరోనా బారిన పడ్డారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. నేటి కరోనా బులిటెన్ ను కూడా విడుదల చేశారు. ఈ బులిటెన్ ప్రకారం గడిచిన 24 గంటలలో రాష్ట్రంలో కరోనా బారిన పడి ఒకరు మృతి చెందారు.

స్నానం చేయడానికి వెళ్లి ఐదుగురు విద్యార్థులు గల్లంతు

విజయవాడ జనవరి 10 (శుభ తెలంగాణ) చందర్లపాడు మండలం ఏటూరు గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. కృష్ణానదిలో స్నానం చేయడానికి వెళ్లి ఐదుగురు విద్యార్థులు గల్లంతయ్యారు . ఏలూరు గ్రామానికి చెందిన చరణ్ ,బాల యేసు, అజయ్, రాజేష్, సన్నీ లు సంక్రాంతి సెలవులు రావడంతో సరదాగా ఈత కొట్టేందుకు కృష్ణానదిలోకి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు దీంతో ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో కృష్ణా నది వైపు వెళ్లిన విద్యార్థులు తల్లిదండ్రులు స్థానికులు తెలపడంతో విద్యార్థుల తల్లిదండ్రులు కృష్ణా నదిలో లో దిగినట్లు గుర్తించి పోలీస్ రెవెన్యూ ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లి విద్యార్థులు ఎక్కడ ఉన్నారనే దానిపై గాలింపు చర్యలు చేపట్టారు.గల్లంతైన విద్యార్థులు వయసు 12-14 సంవత్సరాలు అని బంధువులు చెబుతున్నారు.



కరోనా నిబంధనలు పాటించని ప్రజలు

ప్రతి ఒక్కరూ భారత దేశ సైనికులు వ్యవహరించాలి.

దేశాన్ని,రాష్ట్రాన్ని, కరోనా మహమ్మారి నుండి కాపాడుకోవాలి..

అవసరమైతే తప్ప బయటికి రాకూడదు

అడ్వకేట్ సామ్యూల్ రోలిన్

హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) సోమవారం హైదరాబాద్ లోని మౌలాలి లో మీట్ ది ప్లేస్ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాది అడ్వకేట్ సామ్యూల్ రోలిన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కరోనా మహమ్మారి రోజురోజుకి చాప కింద నీరులా వ్యాపిస్తున్న నేపథ్యంలో జాగ్రత్తలు మరచిన ప్రజలు.ఎక్కడ చూసినా సరే గుంపులు గుంపులుగా ప్రజల గుమిగుడుతున్నారని అవసరం లేకపోయినా బయట తిరుగుతూ కాలయాపన చేస్తున్నారని కోర్టులో,పోలీస్ స్టేషన్ లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రవేశిస్తూ ఏమాత్రం నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్నారని ఫలితంగా కరోనా మహమ్మారి వ్యాప్తికి కారణం అవుతున్నారు అని . ఏ మాత్రం జాగ్రత్త పాటించకుండా ఉన్నారని . ఇలాగైతే ఆరోగ్యంగా ఉన్నవారు కూడా ఆరోగ్యానికి గురి అవుతారని . రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శాఖ ద్వారా కరోనా పై ఎన్ని జాగ్రత్తలు చెప్పినా పట్టించుకోకుండా వారి ప్రాణాలకు అలాగే ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు తెచ్చే ధోరణి మారాలని అవసరమైతే తప్ప బయటకు రాకూడదు ముఖ్యంగా కోర్టు వంటి ప్రదేశాలలో అవసరానికి మించి జనాలు రాకూడదని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి నిబంధనలు పాటించి కుటుంబాన్ని, రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకునే విధంగా ఉండాలని అందుకు దేశ సైనికుడిలా ఉండే బాధ్యత మన అందరిపై ఉందని దేశాన్ని కరోనా మహమ్మారి నుండి కాపాడుకోవాలని అడ్వకేట్ సామ్యూల్ రోలిన్ ఈ సందర్భంగా తన వ్యక్తిగత అభిప్రాయాన్ని తెలియజేశారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే మణిక్ రావు

జహీరాబాద్ జనవరి11(శుభ తెలంగాణ) తెలంగాణ సర్కార్ రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తు రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తూ ఉందని జహీరాబాద్ ఎమ్మెల్యే మణి క్ రావు అన్నారు. సోమవారం జహీరాబాద్ పట్టణంలో ని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో, మండల పరిధిలోని రాంజోల్ రైతు వేదిక భవనంలో నిర్వహించిన రైతుబంధు వారోత్సవాల కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేస్తోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా నిలిచి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. రైతులు అప్పులపాలు కాకూడదని సీఎం కేసీఆర్ రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రైతులకు పెట్టుబడి సహాయం కింద సంవత్సరానికి రెండు విడతల్లో ఎకరాకు 5 వేల రూపాయల చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు. రైతు బంధు ద్వారా రైతుల ఖాతాల్లో యాభై వేల కోట్ల రూపాయలు జమ చేసిన ఘనత ముఖ్యమంత్రిగా కేసీఆర్ కె దక్కుతుందన్నారు. ఇవేకాకుండా రైతులకు 24 గంటల ఉచిత కరెంటు రైతు బీమా సాగునీటి అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తున్నారు. ఆంధ్రప్రదేశ్ బెంగాల్ ఒడిశా జార్ఖండ్ లాంటి రాష్ట్రాలు కూడా తెలంగాణ పథకాలను ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. మొత్తం ప్రపంచంలోనే ఉన్న 20 పథకాలలో రైతు బంధు, రైతు బీమా పథకాలు గొప్పవనీ ఐక్యరాజ్య సమితి ప్రతినిధులు వివిధ దేశాలలో ప్రశంసించడం తెలంగాణకే గర్వకారణమన్నారు. రైతు మేలు కోరే సీఎం కేసీఆర్ రైతులకు నిజమైన బంధువని అన్నా హజారే లాంటి నేతలు ప్రశంసించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మండల రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ తాజుద్దీన్, రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్, రంజోల్ రైతు సమన్వయ అధ్యక్షుడు భాస్కర చారి, వైద్యనాథ్, సత్యం, బాసిత్, అల్లోల్ మల్లన్న, మధ్య రామ్ రెడ్డి, మధ్య శంకర్ రెడ్డి, ఉపేందర్, చిన్న హైదరాబాద్ గ్రామ రైతులు, ఏడి భిక్షపతి, ఏవో ప్రవీణ, ఏ ఈ ఓ ప్రదీప్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ డి ఈ ప్రవీణ్ కుమార్,ఏఈ కోటేశ్వర రావు పాల్గొన్నారు.



వేదాలకు, ప్రకృతికి నిలయం బర్దిపూర్ ఆశ్రమం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి



జహీరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) ఝరాసంగం మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామం వేదాలకు, ప్రకృతి రమణీయతకు నిలయంగా బర్దిపూర్ ఆశ్రమం ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపి రెడ్డి పేర్కొన్నారు.కుటుంబ సభ్యులతో కలిసి బర్దిపూర్ శ్రీ దత్త గిరి మహారాజ్ ఆశ్రమం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు అంతకు ముందు ఆలయ రాజగోపురం వద్ద వైదిక పాఠశాల విద్యార్థులు, అర్చకులు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ జ్యోతిర్లింగాల మండపంలో రుద్రాభిషేకం, మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం శ్రీ దత్తాత్రేయ స్వామి, అత్రి మహాముని, శ్రీ అనసూయ మాత, పంచ వృక్షాలు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నూతనంగా నిర్మించిన గో మందిరం, శ్రీ శనీశ్వర స్వామి మందిరాన్ని సందర్శించారు. అనంతరం ఆయనకు ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖమణి అవధూత మహారాజ్, భావి పీఠాధిపతి డాక్టర్ సిద్దేశ్వరానంద గిరి మహారాజ్ పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉచితంగా వేదాలను అందిస్తున్న ఇటువంటి పాఠశాల సంగారెడ్డి జిల్లాలో ఉండడం ఆశ్రమం జిల్లాకే గర్వకారణమని పేర్కొన్నారు. నాలుగు రాష్ట్రాల విద్యార్థులకు వేదాలను అందిస్తున్న టువంటి పాఠశాల మన రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఉచితంగా విద్యను అందిస్తున్న దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాక సందర్భంగా ఝరాసంగం ఎస్సై గోపి అధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ, మాత, నందిని గిరి మాత, గ్రామస్తులు కోట నారాయణ, తబలా నర్సింలు, కోట శ్రీనివాస్ వైదిక పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సిబ్బందితో సమావేశమైన సీనియర్ సివిల్ జడ్జి దుర్గాప్రసాద్

జహీరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కోర్టు కాంప్లెక్స్ ప్రాంగణంలో అంగన్వాడీ సిబ్బందితో సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మెన్ డి.దుర్గాప్రసాద్ సమావేశమయ్యారు.అంగన్వాడీ కేంద్రంలో సిబ్బంది విధి నిర్వహణలో ఉన్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు.అలాగే విద్యార్థులకు అందుతున్న పోషక ఆహారం, స్టాక్ నియంత్రణ-డిస్ట్రిబ్యూషన్, రిజిస్టర్ల నిర్వహణ, గర్భిణీ స్త్రీ లకు పంపిణి చేసే ఆహారం, ఆరోగ్య విషయాలపై చర్చించారు. చిన్న పిల్లలకు ఇచ్చే పోషక ఆహార నియమాలను ఎపరు ఉల్లంఘించరాదని అన్నారు.కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ దత్తాత్రేయ రెడ్డి, ఏజిపి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడివో సుమతి, సీడీపీఓ బ్రహ్మాజీ, న్యాయవాదులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది మరియు పారాలీగల్ వాలంటీర్ పాల్గొన్నారు.



పాల్వంచ సూసైడ్ కేసు : రామకృష్ణ తల్లి, సోదరి అరెస్టు



ఖమ్మం జనవరి 10 (శుభ తెలంగాణ) పాల్వంచ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెల్సిందే. . ఈ కేసులో ఏ-2 గా ఉన్న కొత్తగూడెం ఎమ్మె ల్యే వనమా వెంకటేశ్వర రావు కుమారుడు వనమా రాఘవను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు. కాగా తాజాగా ఈ కేసులో ఏ-2, ఏ-4 గా రామకృష్ణ తల్లి, సోదరిని పోలీసులు అరెస్టు చేశారు. వీరికి కోర్టు కూడా 14 రోజుల రిమాండ్ విధించారు. ఖమ్మం సబ్ జైలుకు పోలీసులు తరలించారు. అయితే పాల్వంచకు చెందిన నాగ రామకృష్ణ కుటుంబాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కుమారుడు వనమా రాఘవ బెదిరించారని, వేధింపులకు గురి చేశారని కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకోవడం కలకలం సృష్టించింది. దీంతో వనమా రాఘవ ను పోలీసులు ఎనిమిది బృందాలతో గాలించి చివరికి అరెస్టు చేశారు. అలాగే రామకృష్ణ కుటుంబం ఆత్మహత్య కేసులో రామకృష్ణ తల్లి, సోదరి కూడా ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ కేసులో ఏ-2 గా వనమా రాఘవ ఉన్నాడు. అలాగే ఏ-3 గా రామకృష్ణ తల్లి, ఏ-4 గా రామకృష్ణ సోదరి ఉంది. పోలీసులు ఈ రోజు వీరిని అరెస్టు చేశారు.

మోడీ ఆ విగ్రహ ఆవిష్కరణ చేస్తే దేశ ద్రోహి : రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) చైనాలో తయారైన రామనుజాచార్యుల విగ్రహావిష్కరణకు రావద్దని, అలా వస్తే మీరు దేశద్రోహులే అవుతారని ప్రధాని మోడీని ఉద్దేశించి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మోడీ ఎజెండాను కేసీఆర్ అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బండి సంజయ్, మోడీ దేశభక్తి నేతి బీర కాయలో నేతి అంత అని ఆయన ఎద్దేవా చేశారు. బీజేపీ నేతలు మేక్ ఇన్ ఇండియా అని గొప్పలు చెబుతారని, గుజరాత్‌లో పెట్టిన సర్దార్ పటేల్ విగ్రహాన్ని చైనాలో ఎందుకు తయారు చేయించారని ఆయన ప్రశ్నించారు. ముచ్చింతలలో పెట్టబోయే రామానుజాచారి విగ్రహం కూడా చైనాలోనే తయారైందని ఆయన తెలిపారు. చైనాలో తయారైన ఆ విగ్రహ ఆవిష్కరణకు మోడీ ఎలా వస్తారని ఆయన ప్రశ్నించారు. అలాంటప్పుడు మీరు ఎలా దేశ భక్తులు అవుతారని ఆయన ప్రధాని మోడీ పై ధ్వజమెత్తారు.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana.
Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110

నిరంకుశ బదిలీలతో ఉద్యోగుల బలవన్మరణం

హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) తెలంగాణ ప్రభుత్వం నిరంకుశ బదిలీలతో ఉద్యోగులు బలవన్మరణానికి పాల్పడుతున్నారని టీడీపీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోత్స్న ఆరోపించారు. ఎన్టీఆర్ భవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. జీవో 317తో రాష్ట్రమంతా అట్టుడికి పోతుందన్నారు. ఆ జీవోతో ఉద్యోగ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. నియంతృత్వ పోకడలు, దొరతనంతో సీఎం కేసీఆర్ ముందుకుపోతున్నారని ఆరోపించారు. స్థానికత ప్రాతిపదికగా తెలంగాణ ఉద్యమం వచ్చిందని, నీళ్ల నిధులు నియామకాల నినాదంతో తెలంగాణ ఏర్పడిందన్నారు. ఈ మూడింటిని అమలు చేయడంలో కేసీఆర్ ఘోరంగా విఫలమయ్యారన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఒక్క నోటిఫికేషన్ వేయలేయకపోగా ఉద్యోగుల గురించి.. సంక్షేమం గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జీవో 317పై సమీక్ష చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు బక్కని నర్సింహులు ఒక ప్రకటనలో కోరారు.



గంజాయి ముఠా అరెస్ట్

294 కిలోల పట్టివేత

2 సెల్‌ఫోన్లు, 2 కార్లు

రూ. 8 వేల నగదు స్వాధీనం

మొత్తం విలువ రూ. 43.85 లక్షలు

హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) గంజాయిని తరలిస్తున్న ముఠాను ఎస్వోటీ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 294 కిలోల గంజాయి, రూ. 8 వేల నగదు, 2 సెల్‌ఫోన్లు, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం ఎల్బీనగర్ సీపీ క్యాంపు ఆఫీసులో రాచకొండ సీపీ మహేశ్ భగవత్ వెల్లడించారు. సులువుగా డబ్బు సంపాదించడం కోసం గంజాయిని సరఫరా చేస్తున్న అంతరాష్ట్ర గంజాయి ముఠా పోలీసులకు చిక్కింది. నాగర్‌కర్నూల్ జిల్లా వగునూర్ మండలం కిష్టంపల్లికి చెందిన వడ్యావత్ తిరుపతి(27) ఇబ్రాహీంపట్నం బొంగుళూరులో ఉంటూ పెయింటర్‌గా జీవనం సాగిస్తున్నాడు. వడ్యావత్ కల్యాణ్ (19) ఇతడికి సొంత సోదరుడు. నల్లగొండ జిల్లా డిండి మండలం వీరబోయిని పల్లికి చెందిన పాత్లావత్ మంక్తా (25) దూరపు బంధువు, ఇతడు బీఎన్ రెడ్డి నగర్ సాగర్ కాంప్లెక్స్‌లో ఉంటూ ఆటో డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. నల్లగొండ జిల్లా డిండి మండల వీరబోయిన పల్లికి చెందిన పంచవత్ రవీందర్ (24) అలియాస్ రవి ఎల్బీనగర్ లోని భూపేష్ గుప్త నగర్‌లో ఉంటూ క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. వీరందరూ స్నేహితులు. కొంత కాలం క్యాబ్ డ్రైవర్‌గా పని చేసిన వడ్యావత్ తిరుపతికి గతేడాది కోవిడ్ కారణంగా లాక్‌డౌన్ విధించడంతో పని తొరకలేదు. దీంతో ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డాడు. అయితే 25 రోజుల క్రితం డ్రైవింగ్ కోసం మహారాష్ట్రకు వెళ్లాడు. అక్కడ నుండి ఇన్నోవాలో ఓ వ్యక్తితో కలిసి రంపచోడవరం వెళ్లాడు. ఆ వ్యక్తి రంపచోడవరంలో అయ్యింది. అతనితో ఏపీలోని రంపచోడవరం వెళ్లాడు. అక్కడ బాపూజీ అలియాస్ బుచ్చిబాబు అనే గంజాయి స్మగ్లర్ నుండి గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌లో డెలివరి చేశాడు. ఒక్కరోజు గంజాయి సరఫరాకై డ్రైవింగ్ చేసినందుకు రూ. 2 వేలు ఇచ్చాడు. అప్పుడే బుచ్చిబాబు పరిచడం అయ్యాడు. ఎక్కువ డబ్బు సంపాదించడానికి గంజాయి సరఫరా సులువైన మార్గం అని సలహా ఇచ్చాడు. దీంతో ఎలాగైనా సులభంగా డబ్బు సంపాదించాలని అందుకు కోసం ఎండు గంజాయిని స్మగ్లింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇదే విషయాన్ని తన స్నేహితులతో చెప్పాడు. రంపచోడవరంలో 2 కిలోల గంజాయి ప్యాకెట్‌ను రూ. 2 వేలకు కొనుగోలు చేసి తెలంగాణలో రూ. 10 వేలకు విక్రయించేందుకు తన స్నేహితుడు పత్లావత్ మంక్తాతో కలిసి ప్లాన్ చేశాడు. నలుగురు కలిసి ఈ నెల 7వ తేదీన మహీంద్రా మరాజో వాహనాన్ని అద్దెకు తీసుకుని రంపచోడవరం వెళ్లారు. రంపచోడవరంలోని గంజాయి సప్లయర్లు బుచ్చిబాబు, కరమ్ సురేంద్ర ద్వార గంజాయిని కొనుగోలు చేశారు. మొత్తం 294 కేజీల గంజాయిని 147 ప్యాకెట్లుగా ప్యాక్ చేసి మహీంద్రా బొలేరా (టీఎస్ 07 యూఇ 9273) వాహనంలో లోడ్ చేసుకుని నెల 8వ తేదీన హైదరాబాద్ బయలుదేరారు. అర్ధరాత్రి చౌటుప్పల్ టోల్‌ప్లాజా వద్ద పోలీస్ చెక్‌పోస్టును గమనించి తప్పించుకునేందుకు రామన్నపేట వైపు వెళ్తుండగా రామన్నపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 294 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఇద్దరు గంజాయి సరఫరాదారులు పరారీలో ఉన్నారు. చాకచక్యంగా వ్యవహరించి గంజాయి స్మగ్లర్‌లను అదుపులోకి తీసుకున్న ఎస్వోటీ భువనగిరి ఇన్‌స్పెక్టర్ హెచ్ వెంకటేశ్వర్లు, రామన్నపేట సీఐ మోతీరాం, భువనగిరి, రామన్నపేట ఎస్వోటీ పోలీసులను రాచకొండ సీపీ మహేశ్ భగవత్ అభినందించారు.



జీవో 317పై గోబెల్స్ ప్రచారం..

హరీష్ రావు ఫైర్



హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) 317 జీవోను అమలు చేసి ప్రతీ ఉద్యోగాన్ని నింపాలని సీఎంగాఆలోచిస్తుంటే, అడ్డుపడుతున్నారని ఆర్థిక మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. కోర్టుల్లో స్టే తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని, ఇక్కడ జీవో అమలు కావద్దు, ఉద్యోగాలు నింపవద్దు అంటున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ, ఆంధ్ర విడిపోయే సమయంలో కేసీఆర్ అప్పటి హోం మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కలిశారు. రాజ్ నాథ్ సింగ్ వద్దకు వెళ్లి ఆంధ్ర, తెలంగాణ విడిపోతుంది. తెలంగాణ వాళ్లకు,తెలంగాణలో స్థానికంగా ఇవ్వాలన్నారు. ఆనాడు రాజ్ నాథ్ సింగ్ అలా ఇవ్వడం సాధ్యం కాదన్నారు. రాష్ట్రాలు విభజన గతంలో చేసినట్లు చేస్తాం. తప్ప స్థానికులకు స్థానికంగా ఉద్యోగాలు ఇవ్వం అన్నారు. అయినా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నదేంటి. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్రపతి ఉత్తర్వులు తెచ్చారు. భారత రాష్ట్రపతి స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వానికి అనుమతి ఇచ్చారో... అదే జీవోను మేం అమలు చేస్తున్నాం అన్నారు. రాష్ట్ర పతి ఉత్తర్వులు అమలు చేయవద్దంటున్నారు. రాజకీయ లబ్ధికోసం బీజేపీ మాట్లాడుతోంది. మూడేళ్లలో లక్షా 39 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. బీజేపీ అడ్డుకునే ప్రయత్నం చేస్తోంది. ఇది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు. ఏ బీజేపీ రాష్ట్రం కూడా ఉద్యోగులకు ఇంత జీతాలు ఇవ్వడంలేదు. కరోనా కష్టకాలంలో పీఆర్సీ 30 శాతం ఇచ్చిన ప్రభుత్వం మాది. కేంద్ర ప్రభుత్వం ఏడున్నర శాతం ఇచ్చారు. పక్కన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మనకన్నా తక్కువ ఇచ్చింది.ఎక్కడైనా సమస్యలు ఉంటే ఉద్యోగ సంఘాలతో, ఉపాధ్యా సంఘాలతో మాట్లాడి పరిష్కరిస్తాం. బీజేపీది రాద్ధాంతం, బీజేపీది కుట్ర.స్థానికులకు ఉద్యోగాలు దొరకవద్దు అన్న కుటిల నీతి.బీజేపీ మాటలు కేవలం గోబెల్స్ ప్రచారం అని మండిపడ్డారు. పది వేల రైతు బంధు దేశం అంతా ఎందుకు ఇవ్వరు మీకు రైతులపై ప్రేమ ఉంటే ఇవ్వాలన్నారు. మేం ఉద్యోగులకు ఇచ్చినట్లు 30 శాతం ఫిట్మెంట్ మీరు దేశ మంతా ఇవ్వండని సవాల్ చేశారు హరీష్ రావు.

రైతులకు కేసీఆర్ చేసిందేమీ లేదు: రామచందర్ రావు



హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) రైతులకు కేసీఆర్ చేసిందేమి లేదని బీజేపీ సీనియర్ నేత రామచందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కాళేశ్వరం ద్వారా ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ వ్యవసాయ రంగానికి కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు బీజేపీ సిద్ధం మీరు సిద్ధమేనా అంటూ సవాల్ విసిరారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ , సీపీఎం, సీపీఐ పార్టీలు వేర్వేరు కాదన్నారు. అన్ని ఒక్కటే దారిలో నడుస్తాయని ఎద్దేవా చేశారు. రైతు బంధు తీసుకుంటున్న వారిలో టీఆర్ఎస్‌కు చెందిన ప్రజా ప్రతినిధులే అధిక సంఖ్యలో ఉన్నారన్నారు.అంతా బావుంటే తెలంగాణలో రైతుల ఆత్మ హత్యలు ఎందుకు జరుగుతున్నాయో చెప్పాలని రామచందర్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణలో విద్యుత్ ఎంత ఉత్పత్తి చేస్తున్నారో చెప్పాలి? 20రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు క్వాలిటీ విద్యుత్ ఇస్తున్నాయని రామచందర్ రావు అన్నారు. కేసీఆర్ నీళ్లు ఇస్తే.. రైతులు 23లక్షల బోర్లు ఎందుకు ఉపయోగిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణలో గ్రౌండ్ వాటర్ పెరగాడానికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణమని ఆయన తేల్చి చెప్పారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డిలాంటి వాళ్లకు అసలు రైతు బంధుకు ఎందుకు అంటూ టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రామచందర్ రావు ప్రశ్నించారు.

రైతు కష్టం తెలిసిన సీఎం కేసీఆర్: నామా నాగేశ్వరరావు



ఖమ్మం జనవరి 10 (శుభ తెలంగాణ) తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఎంపీ నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. సత్తుపల్లి మండలం నారాయణపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు... తెలంగాణ రైతాంగానికి కేసీఆర్ అండగా నిలిచి రైతుబంధు అమలు చేస్తున్నారన్నారు. రైతు కష్టం తెలిసిన ముఖ్యమంత్రి అని కేసీఆర్‌ను కొనియాడారు. తెలంగాణ రైతాంగం కోసం కేసీఆర్ కేంద్రంతో కొట్లాడుతున్నారన్నారు.రైతులు పండించిన పంటను కొనుగోలు చేయటానికి కేసీఆర్ ముందుకు వచ్చారని నామా పేర్కొన్నారు. దేశంలోనే రైతులకు పెట్టుబడి సాయం అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఈ సందర్భంగా నామా నాగేశ్వరరావు అన్నారు. రైతుల కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో చేస్తుందని సాగునీరు, ఉచిత విద్యుత్‌ను అందజేసి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందని నామా తెలిపారు.



బసవ తారకానికి మద్దతు ఇవ్వండి

మంత్రి హరీష్ రావును కోరిన బాలకృష్ణ

హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) తెలంగాణా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుని కలిశారు నటుడు, ఎమ్మెల్యే, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ నందమూరి బాలకృష్ణ, వీరిద్దరూ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ అందిస్తున్న సేవలను, సంస్థ కార్యకలాపాలను నందమూరి బాలకృష్ణ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకి వివరించారు. అంతే గాకుండా హాస్పిటల్ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి ప్రభుత్వం నుండి తగిన మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విజ్ఞప్తికి మంత్రి సానుకూలంగా స్పందించారు. ఆస్పత్రి అభివృద్ధికి కావాల్సిన సహకారం అందిస్తామని హరీష్ రావు హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. కోవిడ్ టైంలోనూ క్యాన్సర్ రోగులకు అందించిన సేవలను బాలకృష్ణ మంత్రికి వివరించారు.

కేసీఆర్‌కు మానవత్వం ఉంటే ఆ జీవో వెనక్కి తీసుకోవాలి



హైదరాబాద్ జనవరి 10 (శుభ తెలంగాణ) తెలంగాణలో టీఆర్ఎస్- బీజేపీ నేతల అకృత్యాలకు ఉద్యోగులు, జనం బలి అవుతున్నారని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ. వనమా రాఘవ ఎపిసోడ్ ముగియక ముందే.. నిజామాబాద్ లో మరో సంఘటన మొదలైందన్నారు. నిజామాబాద్ లో నలుగురి ఆత్మహత్యలకు బీజేపీ నేతలు కారణం అన్నారు. ఎంపీ అరవింద్ అండ దండలతో దురాగతాలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎంకి మానవత్వం ఉంటే వెంటనే జీఓ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు మధుయాష్కీ. నలుగురు ఆత్మహత్యల వెనక బీజేపీ టీఆర్ఎస్ నేత హస్తం వుందన్నారు మధుయాష్కీ. వడ్డీ వ్యాపారులు ను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. కబ్జా లు ఎక్కువ అయ్యాయని, తెలంగాణ ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలకు కారణం అయిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. ఉపాధ్యాయుల ఆత్మహత్యలకు టీఆర్ఎస్ బాధ్యత వహించాలన్నారు.

ఫాతిమా షేక్ జయంతి ని అధికారికంగా నిర్వహించాలి

భువనగిరి శుభ తెలంగాణ భారతదేశ మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలైన ఫాతిమా షేక్ జయంతి ని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని వై ఎస్ ఆర్ తెలంగాణ పార్టీ భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ మహమ్మద్ అతహర్ డిమాండ్ చేశారు.మన దేశ తొలి ఉపాధ్యాయురాలిగా పేరుగాంచిన సావిత్రిబాయి పూలేతో కలిసి బాలిక విద్యకు కృషి చేసిన మహిళ ఫాతిమా షేక్ అని,ఆమెను ఆధునిక భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా చెబుతారన్నాను. సావిత్రిబాయి పూలే తో కలిసి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని అన్నారు.సావిత్రి బాయి పూలే కలను సాకారం చేసేందుకు నాడు ఉస్మాన్ షేక్ నివాసమే ఓ బడిగా మారిందని,ఆ తర్వాత పూణె పరిసర ప్రాంతాల్లో పలు పాఠశాలలను, వసతి గృహాలను ప్రారంభించి సావిత్రి బాయితో కలిసి బలహీనవర్గాల విద్య కోసం సాగిన అక్షర ఉద్యమంలో ఫాతిమా షేక్ భాగస్వాములయ్యారని అన్నారు. అప్పట్లో ముస్లిం కుటుంబాల్లో కూడా నిరక్షరాస్యత ఎక్కువగా ఉండేదని, సమాజంలో సాంఘిక సమానత్వ సాధన, స్త్రీ విద్యా వ్యాప్తి కోసం సావిత్రిబాయి పూలే చేస్తున్న కార్యక్రమాల్లో ఫాతిమా షేక్ కీలకపాత్ర పోషించారని అన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

రూ.4 లక్షలతో ఏర్పాటు చేసిన 45 సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే...

కుత్బుల్లాపూర్ జనవరి 8 (శుభ తెలంగాణ) కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని బాల్ రెడ్డి నగర్ లో రూ.4 లక్షలతో ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ,మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ గారు మరియు కాలనీ వాసుల సౌజన్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన 45 సీసి కెమెరాలను శనివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్, బాలనగర్ ఇన్స్పెక్టర్ వహీధుద్దిన్ ల తో కలిసి ప్రారంభించారు. అనంతరం సైబర్ ల క్రైమ్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ఏర్పాటు చేసిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో ఎలాంటి నేరాలు జరిగినా తక్షణమే గుర్తించవచ్చని, సీసీ కెమెరాల ద్వారా నిరంతరం భద్రతను పర్యవేక్షించడంతో పాటు దొంగతనాలను నివారించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. ఒక్కో సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని అన్నారు. కాలనీ వాసులు తమ భద్రత కోసం కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని ప్రతి కాలనీలో సీసి కెమెరాల ఏర్పాటుకు సంక్షేమ సంఘాలు ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సుధాకర్ రెడ్డి, శర్మ, శ్రీనివాసరావు, లక్ష్మయ్య, గోపాల్ రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాసరావు, రామారావు మరియు నాయకులు రమణరెడ్డి, సురేందర్ రెడ్డి, మధుకర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.





ఫాక్స్ సాగర్ ఎస్టీపీ నిర్మాణానికి స్థలం కేటాయింపుపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష...

కుత్బుల్లాపూర్ జనవరి (శుభ తెలంగాణ)కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఫాక్స్ సాగర్ చెరువు వద్ద మురుగు నీటి శుద్దీకరణ కేంద్రం (ఎస్టిపీ) నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయింపుపై శనివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ రెవెన్యూ, హెచ్.ఎం.డ బ్ల్యూ.ఎస్.ఎస్.బి ప్రాజెక్ట్స్ అధికారులతో కలిసి చింతల్ లోని తన కార్యాలయం వద్ద సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మురుగు నీటిని శుద్దీకరించేందుకు ఫాక్స్ సాగర్ వద్ద మంజూరైన ఎస్టీపీకి ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థలాన్ని వేగంగా కేటాయించి ఎస్టీపీ నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ సీజీఎం శ్రీధర్, జీఎం తిప్పన్న, ఎమ్మార్వో భూపాల్, డిప్యూటీ ఎమ్మార్వోలు వినయ్, సుధాకర్, కౌన్సిలర్ సన్న రవి, సీనియర్ నాయకులు జిమ్మి దేవేందర్ పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana.
Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110